

“అబ్బబ్బ! ... చంపేస్తున్నారనుకోవోయ్..."

అప్పుడే ఆఫీసులో ప్రవేశించిన రావు వినుగ్గా కుర్చీలో కూలబడుతూ అన్నాడు.

"ఎవరు ? ... ఎవర్ని ?" టేబుల్ మీద పెట్టిన కాళ్ళు అలాగ్గా కదిలిస్తూ కప్పుకేసిచూస్తూ నిర్వికారంగా పరామర్శించాడు శర్మ.

"మనల్నే ... ఎవర్నో అయితే నా కెందుకీ దురద ... ఇక ఎవరంటావా? ... అందరూనూ."

"టీకా తాత్పర్యంతో చెబితేనే నా కర్థం అవుతుంది. మూలం చదివి తెలుసుకోగల పరిజ్ఞానం శూన్యం."

అదే నిర్వికారంగా, నిశ్చింతగా అన్నాడు శర్మ.

"ఇంకా ఏం తాత్పర్యం ఏడవాలి, తినేతిండి దొరక్క నానా గడ్డి కరుస్తుంటే? ... బియ్యం బ్లాకు... పంచదార అద్దసుకూడా దొరకదు ... పప్పులు నిప్పులకన్నా మండిపోతున్నాయ్. ఇలా ఉంటే మనం బావక ఏం ఛస్తాం? అందరు వెధవలూ కలిపి మనల్ని చెప్పుకింద నల్లిని రాచినట్లు రాచేస్తున్నారు!"

"నాయనా రావూ! ... అంత ఉద్రేకం అనవసరం. నానా క్షైరానాపడి విటమిన్లు అసలే లేని ఆ తిండి కాస్తా అరిగిపోతే — దేశంలో అసలే తిండి లేదు. కనుక 'లా ఆఫ్ కన్‌సర్వేషన్ ఆఫ్ ఎనర్జీ' నేర్చుకో! ..."

"అవును ... నాకు తెలీ కడుగుతాను. అసలు ఈ కరువు అంతా నిజంగానే ఉందంటావా? కుండు

కుంటనువాడు కలదో లేదో అన్నట్టు — అది లోగుట్టు పెరుమాళ్ళ కెరుక . . .''

''పెరుమాళ్ళ కెరుకేం? అందరికీ ఎరుకే. ఇన్ని దేశాలనించీ అడుక్కుని తెచ్చుకుంటున్న ధాన్యాలు రేవులో పడి మురిగిపోతూంటే చూసే నాథుడు లేక పోతే కరువు గాక మరేమవుతుంది?'' అప్పుడే వచ్చి కుర్చీలో కూర్చుంటూ అన్నాడు చౌదరి.

''అదిమాత్రం నిజం. లేదు లేదని ఏడ్చి పరాయి వాళ్ళ పట్టుకు తెచ్చుకున్నదే మనం సద్వినియోగం చేసుకోలేకపోతే ఇక మిగతావాటి సంగతి చెప్పేదేమిటి?'' శర్మ టేబిల్‌మీద నించి కాళ్ళు కిందికి దింపుతూ అన్నాడు.

''ఇంత నష్టాన్ని చూస్తూ ఊరుకోవడమన్నది సహించరాని నేరం. అసలే తిండికి లేక జనం ఏడుస్తూంటే, ఇలా నష్టం కళ్ళారా చూస్తూ ఎలా ఊరుకుంటున్నారు?''

''అసలు వాళ్ళకి నోటికీ చేతికీ ఎడంలేకుండా దొరుకుతున్నది. అటువంటప్పుడు ఎవరు ఏమైపోతే వారికేం?''

''ఎవరికి పుట్టిన బిడ్డరా వెక్కివెక్కి ఏడ్చిందన్నట్టు!''

''కరెక్ట్ . . .''

''అందలాలు ఎక్కించి కూర్చోబెట్టి, ఆజ్ఞాపిస్తూ మేపుతూంటే పని చెయ్యటానికి ఒళ్ళు వంగుతుందా?

''వాళ్ళేమిటి బ్రదర్! అందరూ దేశంలో ప్రతి ఒక్కడూ . . . కాలిమీద కాలువేసుకుని కూర్చుని తిండి రావాలనేవాడేగాని . . . ఒళ్ళువంచి పనిచేసే వాడిని చూపించు!'' శర్మ సిగరెట్ వెలిగించుకుంటూ అన్నాడు.

''నిజం . . . ఏదీ సిగరెట్ ఇలా అందుకో . . . అంతెందుకు . . . ఈ టేబుల్ చూడరాదూ . . . ఆ రంగయ్య అస్తమానం అక్కడ స్టూలుమీద కూర్చుని కునికిపాట్లు పడటమేగాని . . . ఎన్నడైనా చెయ్యివేసి తుడిచిన పాపాన పోయేడా? చూడు ఈ ఫైళ్ళనిండా దుమ్ము ఎలా పేరుకుపోయిందో!'' చౌదరి ఫైళ్ళకేసి సిగరెట్ పట్టుకున్న రెండువేళ్ళ తోనూ నటారింగా చూపిస్తూ అన్నాడు.

''అడుగో వాడు వచ్చివెడి చెయ్యివేసి తుడిచేది ఆ మేనేజరు టేబుల్. ఆ తరవాత ఇంకెవరి మొహమూ చూడడు. వెధవ! అదేమంటే నాకు బోలెడు పని ఉందంటాడు.''

''అవును . . . కునికిపాట్లు పడడమే పెద్దపని.''

''అసలు మేనేజరుకి బుద్ధి ఉండాలి. లేకపోతే . . . రోజూ ఆఫీసు ఇలా తగులడుతూంటే . . .'' అని చెప్పాడు రావు. 'ఉస్' అనే శర్మ సంజ్ఞతో నిశ్శబ్దం అయి పెన్ను తెరచి ఒక ఫైలు తెరిచి ముందువేసుకుని తల అందులోకి వంచేశాడు. చౌదరి కూడా ఏవో కాయితాలు చేతపట్టుకొని పెన్నుతో నుదురు కొట్టు కుంటూ కూర్చున్నాడు. శర్మ ఆఫీసు మెయిన్‌డోర్‌కి ఎదురుగా కూర్చుంటాడు. ఎప్పుడూ మెయిన్ డోర్ మీద ఒక కన్నువేసి ఉంచుతాడు. మేనేజరు రాకకు అతని సంజ్ఞ సిగ్నల్ లాంటిది. అది వినగానే అందరూ తీవ్రంగా టేబుల్‌మీది ఫైళలోకి తలలు దూర్చు

**పైవారి లోపాలు విన్నడం తేలిక. అవే లోపాలు తనలో ఉన్నాయని గుర్తించడం కష్టం. నిజంగా తన లోపాలను గుర్తించినవాడు, ఇతరుల లోపాలను అన్వేషించడు.**

తారు మేనేజరు తన గదిలోకి వెళ్ళేదాకా. ఆ తరవాత చౌదరి ఒళ్ళు విరుచుకొని ఆవలించగానే మామూలు స్థితికి వస్తారు అంతా. అంటే మేనేజరు తన గదిలోకి వెళ్ళిపోయాడన్నమాట. మేనేజరు గదిలోకి వెళ్ళాడూ అంటే, సింహం బోనులో ఉంటే చూస్తూ ఆనందించే సర్కసు ప్రేక్షకులలా సంతోషిస్తారు వాళ్ళంతా.

''అవునయ్యా! ఆయనకు ఇదంతా చూసే తీరిక ఎక్కడిది? తన కుర్చీ — టేబులూ శుభ్రంగా ఉంటే సరిపోయె. తనకి వేళకి కాఫీ టిఫిన్ అందుతూంటే సరిపోయె. మిగతా ఆఫీసంతా ఎలా తగలడితే ఆయనకేం?'' అన్నాడు రావు ఆవేశంగా.

''చూడు నాయనా రావూ! ఆఫీసరు అనేవాడికి ఎన్నో పనులు. ఆయన సీలింగు ఫానుకింద రివాల్వింగ్ చెయిర్లో కూర్చుని టేబుల్‌మీద కాళ్ళు పెట్టుకుని సిగరెట్లు కాల్చుకుంటాడా? ఏదో డ్రాఫ్టులో విద్యుయిన్ అనేదాన్లో 'సి' కి బదులు 'యస్' టైప్‌చేసినందుకు మనల్ని చివాట్లు వేస్తాడా? బూతులు రాసి సిగ్గు లేకుండా 'అయామ్ సారీ' అని ముప్పయ్ తిప్పులు తిరిగే లలనతో సరసాలే ఆడతాడా? ఇంటికి ఒకటికి పదిసార్లు ఫోనుచేసి భార్యామణితో సినిమా ప్రోగ్రాంలే వేసుకుంటాడా? లేక నీ కుర్చీలో దుమ్మెంతుందో, నీకు రంగయ్య దోసె, కాఫీ సప్లయ్ చేస్తున్నాడో లేదో నని చూస్తాడా? ఎన్ని పనులు — ఎంత వ్యవహారం . . మాటలా? . . .'' కుర్చీలో వెనక్కి చేరగిలబడి పాట్లో తిరుగుతున్న ఫాన్‌కేసిచూస్తూ తాపీగా ఉపన్యాసం ఇచ్చాడు శర్మ.

''అసలు వీడెప్పుడైనా ఫైల్ ముఖం చూశాడా? ఎంతసేపూ లలనతో పకపకలూ వికవికలూతో సరిపోయె. అందరం కలిసి పిటిషన్ పెడితేసరి. రోగం తక్కువ కుదురుతుంది.'' చౌదరి అన్నాడు.

''అదుగో . . . మాటల్లో మాట వేసుకువచ్చింది లలనామణి బాలాకుమారి'' అని శర్మ అనేసరికి రావూ, చౌదరీ అటు తిరిగేరు.

తెల్లని వాయిల్ చీర, నీలం రంగు బ్లవుజు, చేతిలో గొడుగు, తల్లో పూలతో ప్రవేశించింది లలన. ఆమెకు సుమారు పాతికేళ్ళుంటాయి. చామనఛాయలో ఉంటుంది. మనిషి కొంచెం ఎత్తు. ఎత్తుకుతగ్గ బరువుంటుంది. అంత అనాకారి కాదు, అందాలరాణీ కాదు.

''తెల్లచీర కట్టిందోయ్'' చౌదరి.

''తెల్లచీరేనా? నాకు అనుమానం! ఆ ఒంటిమీద! చూస్తుంటే కొంచెం మబ్బురంగుగా లేదూ?''

మిగతా ఇద్దరూ హాయిగా నవ్వారు.

''అంతేనా? ఆ అందం కందిపోతుందేమోనని

గర్నెపూడి
రాధాకృష్ణమూర్తి

గొడుగుకూడానూ!'' రావు వ్యాఖ్య.

''ఇకను ఆ చెమటకంపు కప్పిపెండుకు, ఈగలు దోమలు పేకలు వెంటబడేలా తర్వేడు పూలు!'' చౌదరి.

''మరి కాసేపటికి ఆ పూలే కంపుకొడతాయి.''

లలన తన కుర్చీలో కూర్చుని న్యూస్ పేపర్ తీసింది.

''అదుగో! చూశావా? ఆఫీసులో అడుగుపెట్టిందో లేదో పేపరు! ఇక పనిచేసినట్టే. రోజూ ఇదే వరస.''

''లేకపోతే అంత ఉద్ధరిస్తున్నది ఏమున్నది కనక?''

''అసలు నన్నడిగితే ఈ ఆడవాళ్ళను ఉద్యోగాల్లో చేర్చుకోవటమంత బుద్ధి తక్కువ మరోటి లేదంటాను'' సిగరెట్ వెలిగిస్తూ అన్నాడు శర్మ.

''బాగా అన్నావు. వీళ్ళు చేసేది లేకపోగా ఆఫీసుకు పిల్లు పట్టి దండుగ అనుకో.''

రంగయ్య వచ్చి ''అయ్యా! పిలుస్తున్నారు'' అన్నాడు శర్మతో.

''అదుగో చూశావూ! క్షణం కూర్చోనివ్వడు గదా! ఎక్కడ సుఖపడిపోతామోనని కుళ్ళు తెవ్రమ్మడికి. సిగరెట్ కాల్చుకునేందుకు కూడా దిక్కులేదు. కర్మ!'' అంటూ సిగరెట్ పారేసికొట్టి ఫైల్ తీసుకు లేచాడు శర్మ.

మళ్ళో అయిదు నిమిషాల్లో తిరిగివచ్చి కుర్చీలో కూర్చుంటూ — ''అన్నీ అర్జంటే! అక్కడికి తనేమో క్షణం తీరికలేని పెద్దమనిషి, మనం ఇక్కడ గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్న చవటలమూను'' అని రుసరుస లాడుతూ ఫైల్ తీశాడు.

రావూ, చౌదరీ ఇద్దరూ ''ఏం జరిగిందోయ్'' అంటూ పరామర్శించేరు.

''ఏముంది — అర్జంటుగా దిష్టిబు డ్రాఫ్టు చేయాలిట. అన్నీ అర్జంటే! ఇప్పుడా ఫైల్ ఎక్కడుందో వెతకాలి. జవాబురాయాలి. టైపుచేయ్యాలి. అప్పుడు శ్రీవారు తప్పులుంటే దంకెవేసి ఫైలు మొహాన విసిరికొడతారు. లేకపోతే శ్రమపడి సంతకం చేసి ఈ రోజు పోస్టులోపోయేట్టు చూడమని పర్మానా జారీచేస్తారు. అంతేనా?''

ఇద్దరూ అతనికి కలిగిన కష్టానికి కళ్ళతోనే సాను భూతి వ్యక్తపరిచారు. శర్మ కుర్చీలోంచి లేచి ఫైల్ కోసం వెదకటం మొదలుపెట్టాడు. అది ఒక బీరువాలో లేదు. చిరాకుగా వచ్చి ''పదండోయ్ — వేడిగా ఒక కప్పు కాఫీ తాగివద్దాం. వెధవఫైళ్ళు కనబడ తయ్యా, చస్తయ్యా! ఇది ఆఫీసు అయితేగా? అడివి నయం దీనికన్నా'', అన్నాడు.

''మరి అర్జంటు అంటివిగా?''

''అన్నీ అర్జంటే. ఫైల్ కన్పించలేదంటే మింటాడా? కాఫీకూడా తాగకుండా పనిచేయ్యాలా ఏం ఈ వెధవ ఉద్యోగానికి తోడు. పదండి పదండి!'' ఇద్దర్నీ లేవదీసుకుపోయ్యాడు.''

''పోనీ ఫైల్ చూడమని రంగయ్యని పంపిద్దాం.''

''ఆ ఏడ్చినట్టుంది. ఆ దరిద్రమొహం తెచ్చేసరికి అది సాయంకాలమవుతుంది. అందాకా ఈ నరకంలో ఈ ఫైళ మధ్య ఏం కర్మ. పదండి కొంచెం గాలయినా పీల్చుకుందాం!''

వెళుతూ వెళుతూ లలన టేబుల్ దగ్గిర ఆగి ''కాఫీతాగి వద్దాం రండి!'' అని ఆప్యాయంగా పిల్చారు ముగ్గురూ.

"ఇప్పుడే భోజనంచేసి వస్తున్నానండీ. మీరూ వెళ్ళి రండి" అంది లలిత.

"అవును. ఆ విధంగా నయితే సరిపోతుంది గాని మనతోవస్తే నలుగురూ ఏమనుకుంటారోనని భయం. అక్కడయితే నాలుగుగోడల మధ్య పోయె." మెట్లుదిగుతూ చౌదరి వ్యాఖ్యానించాడు.

ముగ్గురూ క్యాంటీనుకు వెళ్ళి కూర్చున్నారు. కూర్చున్న ఐదు నిమిషాలకు సర్వరు వచ్చాడు "ఏం కావా"లంటూ. "మూడు స్ట్రాంగ్ కాఫీ పట్టుకురా!" అని ఆర్డరిచ్చాడు రావు.

"చూశావా? మనం వచ్చి కూర్చున్న అరగంటకి కూడా పలకరించే దిక్కులేదు. అసలు మనం వస్తే ఎంత, పోతే ఎంత అన్నట్టు ఉంది వ్యవహారం!" శర్మ.

"అవును మరి . . . ఏదో వచేస్తున్నాడు. ఇంత కాలుగాదా అని ఎవరికి దొరికింది వాడు కతిక, గల్లాపెట్టె గలగల్లాడిపోతూంటే — మనబోటివాళ్ళు వస్తే ఎంత పోతే ఎంత?" చౌదరి అన్నాడు.

"నాలుగు డబ్బులకోసం దుకాణం తెరుచుకున్న ఇతనే ఇంత అధ్వాన్నంగా ఏడుస్తూంటే — ఇక పబ్లిక్ అండర్‌టేకింగు సంగతి వేరే చెప్పాలా!"

సర్వరు కాఫీ తెచ్చాడు.

"మనది డెమోక్రసీ గదోయ్! అందరికీ సమాన స్వాతంత్ర్యం!" కాఫీ సిప్‌చేస్తూ మరో వేదవాక్కు వల్లించాడు శర్మ.

"ఏం! పనిచెయ్యక పోవటానికా?"

"అసలు నన్నడిగితే ఈ పనిచెయ్యనివాళ్ళందర్నీ మరతుపాకుల ముందు నుంచోపెట్టాలంటాను!" చౌదరి అన్నాడు.

"బాగ్యాం. అయితే ముందర నిన్నే నుంచోపెట్టట ఉన్నావ్!" శర్మ అన్నాడు.

"ఆc — నిన్నూ నన్నే . . ఈ లెక్కానికి మనం చేసే చాకిరి చాలనట్టు...క్షణం తీరిక, దమ్మిడీ ఆదాయం లేదన్నట్టు — కనబడుతూనే ఉందిగా. కప్పుకాఫీ ఆ గొందుకు వచ్చినా ఫైళ్ళ గొడవ బుర్రను కుమ్మరి పురుగులా తొలుస్తూంటే..." రావు.

"ఎంతచేసినా వాడికి తృప్తి అనేది ఏ కోశానా ఉంటేనా? ఎంతసేపటికీ పనిచెయ్యలేదనే ఏడుపు."

"ఏముంది! వాడికి పనిలేకపోతే . . . ఇక మనమీద పడి పేనుకు తినడమే వాడికి ఉద్యోగం. వాడసలేమో పర్ఫెక్ట్ బ్రూట్!"

కాఫీలు ముగించి తిరుగుముఖం పట్టారు.

"చూశావా! మనం ఇటుపోయాం. ఆవిడ వాడి గదిలో దూరింది." లలిత తన సీటులో లేకపోవటం గమనించి మిగతా ఇద్దరినీ హెచ్చరించాడు చౌదరి.

"స్వామీ! వాడు ఎంత చెడ్డా మేనేజరు. అక్కడకి వస్తాడు." శర్మ అన్నాడు.

ముగ్గురూ సీట్లో కూర్చున్నారు.

"ఛీ . . .ఛీ . . . ఇంకా పదకొండుగంటలే! . . . మన ఆఫీసులో గడియారానికి కూడా బద్ధకమే." చిరాగ్గా అన్నాడు రావు.

"అవును డెమోక్రసీలో సర్వసమానత్వం."

ఇంతలో తలుపు తెరుచుకొని మేనేజరు రూంలోనించి వస్తూ — "మిమ్మల్ని పిలుస్తున్నారండీ" అంది లలిత శర్మనుద్దేశించి. చెప్పి వెళ్ళి తనసీట్లో కూర్చుంది.

"ఎందుకు పిలిచాడో! వెళ్ళి చెప్పి ఉండొచ్చుంది వీళ్ళ ముగ్గురూ కాఫీకి పోయారని. 'ఓర్వలేని పిశాచి, లోకం' అని గురజాడ ఊరికే అన్నాడా?"

శర్మ రెండు నిమిషాల తరవాత తిరిగి వచ్చాడు రుసరుసలాడుతూ. "వెధవ వెధవ . . . అర్థంటుట పోటి అర్థంటు. అన్నీ అర్జంటే. ఫైల్ లంచ్ టైములోపల కన్పించి డ్రాఫ్టు తయారుచెయ్యాలిట. వచ్చి వెతకమని తెలుస్తుంది. పిడి తాటికి కనిపించినా వదిలే చెవి కోయించుకుంటాను. ఊరికే అక్కడ కూర్చుని పురమాయిస్తుంటే సరా!" . . . విసుగ్గా ఫైల్ వెదకడం మొదలుపెట్టాడు.

కాలింగ్‌బెల్ జోరుగా మోగింది రెండుసార్లు — ఈ సారి రావుకు పిలుపు.

"అదీ! నీమాట అయింది . . . ఇక నేను. క్షణం నేను కూర్చోనివ్వడు కదా!" పిడుగు, పెన్సిలూ తీసుకొని డిక్టేషన్ తీసుకునేందుకు పోయాడు రావు. రావూ, శర్మా ఇద్దరూ లేకపోయేసరికి విసుగేసి డ్రాయర్లోంచి బ్లేడుతీసి జాగ్రత్తగా గోళ్ళు తీసుకొంటూ కూర్చున్నాడు చౌదరి. చక్కగా ఒక్కొక్క గోరే తీసి పింగాణి బుట్టలో పారేసి గోళ్ళు నున్నగా చిన్నాడు. బ్లేడు

> **మాటలు**
>
> సిపాక ఘాతుక మృగాన్ని మచ్చికచేసుకోవచ్చును; అడవి అంతా కాలిపోగానే కార్చిచ్చు క్రమంగా చల్లారిపోతుంది. కాని సివన్ను చెడ మాట నిరంతర పరిణామంమాత్రం దేపంతయినా అరికట్టలేవు!
>
> —ఎఫ్. డబ్ల్యు. రాబర్ట్‌సన్

డ్రాయర్లో పారేసి పొరుగు లోపలికి తోసి గడియారం తీసి చూశాడు ఒళ్ళు విరుచుకుంటూ. ఇంకా లంచ్ అవర్‌కి పావుగంట ఉంది. తీరుగా ముందర కుర్చీ వేసుకుని కూర్చుని తనకి కావలసిన ఫైల్‌కోసం తీరిగ్గా కళ్ళతో వెదుకుతున్నాడు శర్మ.

"పాపం . . ." జాలివేసింది చౌదరికి.

'అతనన్నట్టు ఇది ఆఫీసా అడివా! లేకపోతే ఫైల్ కన్పించకపోతే ఎలా వీడవటం!' విసుగేసి ఒక ఫైల్ తీసి గట్టిగా టేబుల్‌కేసి కొట్టాడు. అటమిక్ టెస్ట్‌లో గొడుగులాగా లేచే పొగలాగా దుమ్ములేచింది. ముక్కులోకి దుమ్ముపోయి ఉక్కిరి బిక్కిరిఅయినాడు చౌదరి. రుమాలు ముక్కుకి అడ్డంపెట్టుకొని చిర్రున చీదాడు. కోపంవచ్చి బయటికి పోయాడు. కాసేపయ్యాక తిరిగి వచ్చి — "ఏమోయ్! కనపళ్ళేదా ఫైలు!" అన్నాడు ఇంకా అలాగే కూర్చున్న శర్మతో.

"ఏదో ఏ ధర్మమా అని . . ." అంటూ ఫైల్ తీసుకువచ్చి సీట్లో కూర్చున్నాడు శర్మ.

తలుపు తీసుకుని విసురుగా వచ్చి తన కుర్చీలో కూలబడ్డాడు రావు నుదుటి చెమటను తుడుచు కుంటూ. "పిడి దుంపతెగ చంపేశాడు. వెధవ డిక్టే షన్లూ పీడూను. పీరియడ్ కోలాగా! మనిషి దొరికా డంటే వదిలిపెట్టడు. ఇంత డిక్టేషనూ ఇప్పుడు స్టెనోగ్రఫీ లోనే కాదు. ఇవాళ పోవాలిట. వచ్చి కూచుని ఐదు నిమిషాలు ఇప్పుడే గాడ చెయ్యవేస్తే తెలుసు." స్టెనోపేడ్ టేబుల్‌మీద పెట్టి పెన్సిల్ సొరుగులోకి గిరటువేసి కుర్చీలో కూలబడ్డాడు.

"హమ్మయ్య! లంచ్ అవర్ అయింది. కొంచెం ఊపిరి పీల్చుకోవచ్చు." తీరిగ్గా సినిమారంగం తీశాడు చౌదరి.

శర్మ ఫైలు అవతలపడేసి స్వ్యాపీనేవరు తీయ బోతున్నాడు. రావు సొరుగులోంచి క్రాసువర్డు పజల్ తీసి తీవ్రంగా అందులో నిమగ్నుడయ్యాడు.

"ఏమిటోయ్ . . . విస్మర్ పజిల్!" ప్రశ్నించాడు చౌదరి.

"అనేవాడు! పదేగాని . . . దీనికి 'కోల్డ్ ఆర్ గోల్డ్' ఏది సరిపోతుందంటావు?"

చౌదరి తీవ్రంగా ఆలోచించటం ఆరంభించాడు. "నా ఉద్దేశంలో 'కోల్డ్' అనుకుంటాను" అన్నాడు.

"ఏదీ, నన్ను చూడనీ!" చదువుతున్న పేపరు అవతల పడేసి ఆ సమస్యలోకి తలదూర్చాడు శర్మ.

ఒక సిగరెట్ వెలిగించి పొగ ఊదుతూ "నా ఉద్దేశంలో గోల్డ్ అనుకుంటాను" అన్నాడు.

"ఈ సందర్భంలో అది 'కోల్డ్' అవాలి. అంతకు మించి మరో అవకాశం లేదు." చౌదరి అన్నాడు బల్లమీద దెబ్బకొట్టినట్టు.

"కావచ్చు. నాకుమాత్రం అది 'గోల్డ్' సరయిన మాట అనిపిస్తోంది" అంటూ వెళ్ళి తనసీటులో కూర్చుని పేపరు తీసుకున్నాడు శర్మ.

వీళ్ళిద్దరి వాలకంచూసి ఇటూ తేలక పజిల్ గ్ధిన్నలోకి దిగి తలపట్టుకుని కూర్చున్నాడు రావు.

"ఇదుగో మరో రైలు ప్రమాదమోయ్! మాటు పాతిక మంది మరణం, నూరుడు వందల మందికి గాయాలు!" శర్మ వార్త చదివాడు.

"అసలు ఈ రైళ్ళసేవ ప్రమాదాలకోసమే వర్క్ ఉంది." చౌదరి సినిమారంగంలోనించి తలెత్తి అన్నాడు.

"బావుంది. ప్రయాణం చెయ్యాలంటే ముందు లైఫ్ ఇన్సూర్ చేసుకోవాలి ఇకనించి." కోల్డ్—గోల్డ్‌లో ఏది ఎన్నుకోవాలో తెలీక, తాత్కాలికంగా దాన్ని వదిలేసి తన ఆలోచన చెప్పాడు రావు.

"నన్నడిగితే జీవితంలో రైల్లో ప్రయాణం చేసే అవకాశం ఉన్న ఏ వ్యక్తినీ క్షమాచేయించకూడ దంటాను." శర్మ అన్నాడు.

"అసలు అదిగాదు లే! జనాభా సమస్యకు ఈ రైలు ప్రమాదాలు ఒక జవాబుగా దొరికినట్టున్నయ్!" చౌదరి అన్నాడు.

"వండర్‌ఫుల్! అదే నిజం!" ఇద్దరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

"ఇదుగోనోయ్! ఈసారి తారేఖా పరిణయంలో మన పీపీలిద్దరూ జోడీ!" సినిమారంగంలో ఒక పేజీలో ఫోటో చూస్తూ అన్నాడు చౌదరి.

"ఇంకేం! ఆ అరవై పిళ్ళ యువకునికీ — ఈ రెండు వందల కొసుల నంతనూరికీ సరిపోయింది!" రావు అన్నాడు.

"ఇంకా వాళ్ళిద్దరూ నటిస్తున్నందుకు ఆయుర్దాయం

...లేకుండ!" శర్మ చిదరింపుగా అన్నాడు.

"వాళ్ళకేం బ్రదర్! చూసేవాళ్ళకే బుద్ధి లేకపోతే — ఇంకా నాలుగు డబ్బు వచ్చేటప్పుడు వాళ్ళని అని ప్రయోజనం ఏముంది!"

"నాలుగు రాళ్ళు గాటు — ఓ డబ్బాగాళ్ళు విసరాలి చెప్పనవిమారా. అప్పటికిగాని బుద్ధిరాదు."

"ఏం ప్రయోజనం! ఇదేమైనా నాటకమా ... స్టేజీ లోపలికి తప్పుకోటానికి! ... తెర దిగుతుంది."

"నా ఉద్దేశంలో మన హీరోయిన్నీ — హీరోని వరించి ... ఉంటుంది" చౌదరి అన్నాడు.

"నాయనా, ఆ పరిశోధనం వద్దు. అందులో నీ ... వెయ్యాల్సిన గతి మనకు పడుతుంది. నా ... ఒకటో అదో మన నెత్తిన ... ఇప్పటికి ఈ చాకిరీ చాలక ఇంకా ఆ ..., గూడా ఎందుకు?" రావు అన్నాడు.

"అరె! లంచవరు అయిపోవస్తున్నదే! పదండోయ్ ఓ కప్పు కాఫీ అన్నా తాగివద్దాం. ఇంకేం లేకపోతే ...!"

"వాడు అరిగెపుదేసి ఇవాళలోగా పోవాలన్నాడే!" రావు సందేహంగా అన్నాడు.

"ఏర్పాటు. ... ఇస్తేనే అర్జంటు అని! ... వాడికి పోవలసినవి మొహస్తే అర్జంటు ... ఆ రెంటికి రాటాకు చప్పుడుకు బేజా ... ఎలా తెలుస్తుంది!" శర్మ ధైర్యం చెప్పి లేవదీశాడు.

"లంచవరు అయిపోయిందే!" అనుమానంగా లేస్తూ అన్నాడు రావు.

"అయిపోతే పోయింది. ఏం ఈ ముప్పై ఉద్యోగానికీ తోడు పదినిమిషాలు కాఫీకాదా ... పద పద ..." శర్మ ధైర్యం చెప్పి ...

ఓ అరగంట తరవాత తిరిగి ఆఫీసులో ప్రవేశించారు ముగ్గురూ. "ఈ రద్దీ విపరీతంగా ఉన్నప్పుడు పోవాలంటే నాకు మహా పెద్ద చిరాకు. వచ్చినప్పుడే అంతంత మాత్రం. ఇక ఈ రష్‌లో మన మొఖం చూసేనాథుడు ఉండడు. టయిమ్ వేస్ట్." కుర్చీలో కూర్చుంటూ అన్నాడు శర్మ.

ఇంతలో ... వచ్చి "పని అయిపోయిందేమో కనుక్కోమన్నారండి!" అన్నాడు శర్మతో.

"చెప్పు ... ఇదేం ... అవటానికి. ... ఉన్నది" అన్నాడు ...

ఫైలు తీస్తూ ... రావు కూడా మిషన్‌లో కాయితాలూ కార్బన్ పేపరూ దూర్చి టైప్ చేయటం ఆరంభించాడు.

"ఈ విసెన్‌మెంటు మీతో ... చేయమన్నాడండీ!" లలన ఒక ఫైలుతో ప్రవేశిస్తూ అన్నది. అతను జవాబు చెప్పేలోగానే ఒక కుర్చీ లాక్కుని టేబుల్ దగ్గరగా కూర్చుంది.

'ఎందుకు వచ్చిన కష్టంరా!' అని లోపల తిట్టుకుంటూ మింగలేక కక్కలేక ఆ ఫైల్లో తల దూర్చాడు చౌదరి. తాత్కాలికంగా పని ఆపి అలాగే అర్థవంతమైన చూపుతో సంకేతాలు పంపుకున్నారు శర్మ, రావు.

ఓ పావుగంట గడిచిన తరవాత "నాకేం అర్థం కావటంలేదు. ఫ్రెష్ సారగు కొంచెం చేసిపెట్టండి!" అంటూ లలన తన సీట్లోకి వెళ్ళిపోయింది.

"... నా! ... అయిపోతూ, ... సుఖ మారిక, ... రుద్దిపోయింది. తీరా నేను చేసియిస్తే ... టింగురంగా అంటూ వెళ్ళి వాడితో అంతా తనే ఉద్ధరించినట్లు కొయ్యటానికి నేనే ఇంత వాజమ్మ అనుకుంది కాబోలు. చేసుకుంటే చేసుగాం టుంది లేకపోతే ... నేను ... ఇంటిలో ... చూస్తా, ఏం చేస్తుందో!" ... మూసేస్తూ అన్నాడు చౌదరి.

"అబ్బా ... కొత్త కొత్త చేసులు ... పుడుతున్నాయి. పాపం చౌదరి." ఒళ్ళు విరుచుకుంటూ అన్నాడు రావు.

"ఇంకా ... టైమ్ ఉందికాబోలు ఈ సాంతం నుంచి బయట పడటానికి." సిగరెట్ వెలిగించుకుంటూ గడియారం వంక చూస్తూ అన్నాడు శర్మ.

"ఎందుకీ అనవసరం శ్రమ! అది అదేదో చప్పుడా? అది అవతల పారేసి కొంచెం రెస్టు తీసుకోండి" అని చౌదరి అన్నాడు.

"ఆ లెటరు డ్రాఫ్టు పూర్తిచేసి నా టేబుల్ మీద ఉంచండి." ... వెళుతూ మేనేజరు చెప్పి వెళ్ళాడు.

ఇద్దరూ "యస్ సర్" అన్నారు ఏకకంఠంతో ... సంచుని.

"చూశావా! ఈయనగారేమో వెళ్ళి క్లబ్‌లో టెన్నిస్ ఆడుకోవచ్చు — మనమేమో వెట్టి చాకిరీ చెయ్యాలన్నమాట!" ... అన్నాడు.

"... మేనేజరయింది." శర్మ తాపీగా అన్నాడు.

"మనం మేనేజర్లం అవద్దుకాని మరయంత్రం కాకుండా ఉంటే చాలు. ఇక ఆపండి పని ఇవాళ్టికి" అన్నాడు చౌదరి.

"అదుగో చూశావా! ఆ మహానుభావుడు అటు వెళ్ళాడు, ఆవిడగారు ఇటు లేచి జారుకుంటున్నది. అలా ఉండాలి తెలివంటే" అన్నాడు రావు గొడుగు తీసుకుని నిష్క్రమిస్తున్న లలనను చూస్తూ.

"ఊహూ... అందరూ మనలాంటి దద్దమ్మలే ఉంటారూ ఆఫీసు పట్టుకు వేళ్ళాడుతూ."

"పొద్దుటినించి కాగితంమీద కలంపెట్టి రాసిన పాపాన పోయిందా?"

"సరే! కంచే చేనుమేసినట్లు శ్రీవారే గంట ముందుగా దయచేస్తే ఇక ఈవిడగారి సంగతిచెప్పాలా!"

"అందుకే ఇలా పని ఎగ్గొట్టే వాళ్ళని మర యంత్రాల ముందు నిలబెట్టాలి."

"కరెక్ట్! ఇది పదేగానీ బయలుదేరండి. మళ్ళీ ఆలస్యంగా వెళితే ఇక్కడ చాకిరీ గాక అక్కడ బస్సు దగ్గిర నుంచోవాలి. ఏముంది! పనిలేని వెధవలంతా ముందు కూర్చుంటారు. అందరూ ఇలా ఉంటే ఇక దేశం బాగుపడాలంటే ఎలా బాగుపడుతుంది" అన్నాడు రావు టైపు మిషన్‌కి కవరు తగిలిస్తూ.

"ఇకను ఎలా బాగుపడుతుంది!" అన్నాడు శర్మ టైలు ...స్తూ. ★


ఋతుక్రమం అస్వస్థత?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి



దేవి పిల్సు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును 2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు హాని కలిగించదు

Mfrs:- SEENU & CO., MADRAS-21

ప్రకటన G. O. Ms. No. 1121 క్రింద అనుమతించబడినది



# శాంతి నికేతన్ ట్యుటోరియల్ కాలేజి

## 12/178, అమ్మవారిశాల వీధి — కడప

అత్యుత్తమ శిక్షణ - మంచి ఫలితములు, 1968 మార్చి మెట్రిక్ ఫలితములు నూటికి నూరు మంది ఉత్తీర్ణులు - S.S.L.C. 75% - ఇంగ్లీషు - తెలుగు మీడియంలు - హాస్టల్ ట్యూషన్ వసతులు గలవు. బోధనా తరగతులు - మెట్రిక్ - S.S.L.C., X Class, P.U.C. and VII Form.

K. SUBRAHMANYAM, B.E.,
PRINCIPAL